మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 4.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 91 ‖ వెల (Price) రూ.6.50


బుధవారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి ఉదయం 9-46 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పూర్తి. వర్జ్యం: ఉదయం 11-18 నుంచి పగలు 1-06 వరకు. రాహుకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-47 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-50 నుంచి పగలు 12-39 వరకు. అమృతకాలం: రాత్రి 10-07 నుంచి రాత్రి 11-55 వరకు.



నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగనూలు చెరువు బ్యాక్‌వాటర్ ముంచెత్తడంతో శ్రీపురం సమీపంలోని వెంకటాద్రి రిజర్వాయర్ పంప్‌హౌస్‌లోకి సోమవారం అర్ధరాత్రి భారీగా చేరిన వరద నీరు

# వట్టెం పంప్‌హౌస్ మునక

## వరద నీటిలో పది బాహుబలి మోటర్లు

- ఉప్పొంగిన నాగనూలు, కుమ్మెర చెరువులు
- అర్ధరాత్రి శ్రీపురం టన్నెల్‌ను ముంచెత్తిన వరద
- చూస్తుండగానే 20 కి.మీ మేర నిండిన నీళ్లు
- వందల కోట్లలో ఆస్తి నష్టం.. తప్పిన ప్రాణహాని
- నీటిని తోడేసేందుకు నెలకుపైగా పట్టే అవకాశం
- ఈ ఘటనతో ప్రాజెక్టు నిర్మాణం మరింత జాప్యం?
- అధికార్లు అప్రమత్తంగా లేకపోవడమే కారణమా?
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం : మర్రి
- ముఖ్యమంత్రి స్పందించాలని నాగం డిమాండ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న వట్టెం (వెంకటాద్రి) రిజర్వాయర్ పంప్‌హౌస్ నీట మునిగింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు రెండుచోట్ల టన్నెళ్లలోకి భారీగా వరద పోటెత్తింది. సుమారు 20 కిలో మీటర్ల మేర టన్నెళ్ల నిండా వరద నిండిపోయింది. చూస్తుండగానే సర్జ్‌పూల్, పంప్‌హౌస్, దానిలోని పది బాహుబలి మోటర్లు నీట మునిగిపోయాయి. దీంతో నష్టం రూ.వందల కోట్లలో ఉంటుందని ఇంజినీర్లు అంచనా వేస్తున్నారు. అర్ధరాత్రి కావడం, అదృష్టవశాత్తు పంప్‌హౌస్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ › 4వ పేజీలో

# మంత్రుల వల్లే కాల్వకు గండి!

- ఎస్కేప్ రెగ్యులేటర్లు, తూముల షట్టర్లు తెరవకుండా వెల్డింగ్
- దాని పర్యవసానమే నడిగూడెంలో సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు గండి
- యాసంగిలో ఖమ్మానికి నీటి తరలింపు సమయంలో నిర్వాకం
- మంత్రులు తుమ్మల, పొంగులేటిపై మండిపడుతున్న రైతులు

సూర్యాపేట, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం సమీపంలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు గండి పడటానికి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డే కారణమని తెలుస్తున్నది. ఇద్దరు మంత్రులు కలిసి ఈ ఏడాది ఏప్రిల్‌లో దౌర్జన్యంగా ఎడమ కాల్వ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరుకు నీటిని తరలించారు. నాడు కనీసం ఒక్క తడికి నీటిని విడుదల చేస్తే పంట చేతికి వస్తదని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయకట్టు రైతులు గగ్గోలు పెట్టారు. ఇదే › 4వ పేజీలో



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయకుండా ఎస్కేప్ చానల్ షట్టర్‌కు వెల్డింగ్ చేసిన దృశ్యం



ఖమ్మం నగరంలో వరద కారణంగా మున్నేరు పరిసర కాలనీల్లో ఇండ్లన్నీ బురదతో నిండిపోయాయి. కాల్వొడ్డు ప్రాంతంలో బురదలోనే ఇంటి సామగ్రిని శుభ్రం చేసుకునే పనిలో నిమగ్నమైన బాధితురాలు



రౌడీమూక రాళ్ల దాడిలో బీఆర్‌ఎస్ నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ప్రయాణిస్తున్న వాహనం అద్దం పగిలిన దృశ్యం.



దాడికి పాల్పడుతుండగా కాంగ్రెస్ నాయకుడు ఎండీ షుకూర్‌ను వెంటాడి పట్టుకున్న స్థానికులు



ఖమ్మంలో మున్నేరు వరద బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామా, ఎంపీ వద్దిరాజు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఉపేందర్‌రెడ్డి, సండ్ర తదితరులు

# మూడ్రోజులైనా మురుగే

- రోడ్లు, ఇండ్లన్నీ బురదలోనే.. ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త
- శానిటేషన్ లేదు.. బ్లీచింగ్ చల్లలేదు.. చిమ్మచీకట్లోనే ప్రాంతాలు
- బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న మున్నేరు ముంపు బాధితులు

ఖమ్మం, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మున్నేరుకు ముంపు వచ్చి మూడ్రోజులవుతున్నా మురుగును తొలగించేనాథుడే కరువయ్యాడు. కట్టుబట్టలతో ఉన్న బాధితులకు పస్తులు తప్పడం లేదు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు అక్కడక్కడ కనిపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో బాధితుల కనీస అవసరాలను పట్టించుకోవట్లేదు. ఖమ్మంలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, వెంకటేశ్వరనగర్, మాణిక్యనగర్, మోతీనగర్, › 5వ పేజీలో

## వరద బాధితులకు ఉద్యోగుల సాయం

- ఒకరోజు మూల వేతనం అందిస్తూ జేఏసీల నిర్ణయం
- విరాళాలను ప్రకటించిన పలువురు సినీ ప్రముఖులు › 7



## ప్రధాని రావాలి

- తక్షణం 2 వేల కోట్లు ఇవ్వాలి
- వర్ష బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి: సీఎం › 4
- జిల్లాకో హైడ్రా ఉండాలని వ్యాఖ్య

## జాతీయ విపత్తుగా ప్రకటించలేం

- ముందే హెచ్చరించినా వరదల్లో తప్పని ప్రాణనష్టం
- మృతుల కుటుంబాలకు కేంద్రం 3 లక్షలు: కిషన్‌రెడ్డి › 4

# పరామర్శపై రాళ్లదాడి

## హరీశ్ బృందంపై కాంగ్రెస్ గూండాగిరి.. ఖమ్మం పర్యటనలో దౌర్జన్యం

- ప్రజలను ఓదార్చేందుకు వెళ్తే ఓర్వలేని అధికార పార్టీ
- కాన్వాయ్‌పై రాళ్లతో, కార్యకర్తలపై కర్రలతో వీరంగం
- హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కార్ల అద్దాలు ధ్వంసం
- బీఆర్‌ఎస్ యువనేత సంతోష్‌రెడ్డికి తీవ్ర గాయాలు
- రౌడీమూక దాడి జరుపుతుంటే పోలీసుల ప్రేక్షకపాత్ర
- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకేనా దాడి?
- హైదరాబాద్ నుంచి ఆదేశాలతోనే ఖమ్మం అటాక్?
- 'మిక్కిలినేని అండ్ కో' పనేనంటున్న ప్రత్యక్షసాక్షులు
- హత్యాయత్నంపై ఖమ్మం సీపీకి బీఆర్‌ఎస్ ఫిర్యాదు



దాడిలో తీవ్రంగా గాయపడిన బీఆర్‌ఎస్ యువనేత సంతోష్‌రెడ్డిని దవాఖానకు తరలిస్తున్న స్థానికులు

### ఇదేం ప్రతీకార పాలన?

- బాధితులకు భరోసా ఇస్తే దాడి చేస్తరా?
- సహాయ చర్యల్లో సర్కార్ అట్టర్‌ఫ్లాప్
- 30 మంది మరణిస్తే 16 మందే అంటారా?
- బాధితులకు బీఆర్‌ఎస్ సాయం: హరీశ్
- సిగ్గుమాలిన రాజకీయాలు ఆపండి: కేటీఆర్
- తెలంగాణకు గూండా సంస్కృతి తెస్తున్నరు
- దాడి నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి
- ప్రజలతోనే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పిస్తం
- బీఆర్‌ఎస్ నేతలు, ప్రజాప్రతినిధుల హెచ్చరిక

(ఖమ్మం నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి)/ ఖమ్మం, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మున్నేరు వరద ముంపునకు గురైన నిరాశ్రయులను పరామర్శించి భరోసా కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో మంగళవారం పర్యటించిన బీఆర్‌ఎస్ నేతలు, మాజీ మంత్రులపై కాంగ్రెస్ పార్టీ గూండాలు కొందరు దాడులకు దిగారు. వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్ భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరి 24 గంటలు కూడా కాకముందే.. సహాయక చర్యల కోసం, బాధితులకు భరోసా ఇచ్చేందుకు వచ్చిన బీఆర్‌ఎస్ కీలకనేతలపై కాంగ్రెస్ › 2వ పేజీలో


## రీడింగ్ గ్లాసెస్‌కు ఇక చెల్లు!

- కండ్లద్దాల అవసరం లేకుండా ఐ డ్రాప్స్
- ఎన్టాడ్ ఫార్మాస్యూటికల్స్ తయారీ
- వచ్చే నెల మార్కెట్లోకి.. ధర 350 › 8



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 66 | 99 | 175 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 121 | 200 |

Conditions Apply.

Issued in the interest of consumers


# ఆదివాసీ మహిళపై అమానుష దాడి

## అత్యాచారయత్నాన్ని ప్రతిఘటించిందని ఇనుపరాడ్డుతో దాడి

### తీవ్ర రక్తస్రావమై స్పృహతప్పి పడిపోయిన బాధితురాలు

- మృతి చెందిందని వదిలి వెళ్లిన ఆటో డ్రైవర్
- స్థానికుల సాయం.. దవాఖానకు తరలింపు
- 31న రాఖీ కట్టేందుకు వెళ్తుండగా ఘటన
- స్పృహ రావడంతో మంగళవారం వెలుగులోకి
- జైనూర్‌లో ఆదివాసీ సంఘాల రాస్తారోకో



జైనూర్ మండలంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఆదివాసీ సంఘాల నేతలు

జైనూర్, సెప్టెంబర్ 3: ఒంటరిగా ఊరెళ్తున్న ఆదివాసీ మహిళపై ఓ వ్యక్తి లైంగికదాడికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో హత్యాయత్నం చేసి తీవ్రంగా గాయపర్చి పారిపోయాడు. మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం దేవుగూడ శివారులో చోటుచేసుకుంది. దేవుగూడకు చెందిన ఆదివాసీ మహిళ సోదరులకు రాఖీ › 7వ పేజీలో

# ఔటర్ లోపలి గ్రామాలన్నీ మున్సిపాలిటీల్లోకి!

- 51 గ్రామ పంచాయతీల విలీనంపై ఆర్డినెన్స్
- ఫిబ్రవరిలో మున్సిపాలిటీలన్నీ జీహెచ్‌ఎంసీ కిందికి

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 51 గ్రామ పంచాయతీలు సమీపంలోని మున్సిపాలిటీల్లో విలీనం అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ గెజిట్‌పై గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతి ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. ఔటర్ రింగ్‌రోడ్డులోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులోభాగంగా ముందుగా.. పాలకవర్గాల పదవీ కాలం పూర్తయిన గ్రామ పంచాయతీలను వాటికి సమీపంలోని మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం వచ్చే జనవరిలో ముగియనుంది. అప్పటివరకు ఆ పాలకవర్గాలను కొనసాగించి ఆ తరువాత ఆ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామాలను మొదటిదశలో సమీపంలోని మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనం ప్రక్రియపై ఆగస్టు ఒకటిన ప్రభుత్వం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో క్యాబినెట్ సబ్‌కమిటీని › 7వ పేజీలో







# ప్లీజ్.. మీ లంచం వాపస్ తీసుకోండి!

- ఏసీబీ వరుస దాడుల నేపథ్యంలో సెట్‌రైట్
- లంచమిచ్చిన వ్యక్తుల కోసం వెతుకులాట
- తీసుకున్న డబ్బు వాపస్ చేస్తున్న పోలీసులు

లంచం కోసం చెయ్యిచాచే ఉద్యోగులను చూశాం. కానీ తొలిసారి లంచమిచ్చినవారిని వెతుక్కుని మరీ డబ్బులు వాపస్ చేసే ధోరణిని చూస్తున్నాం. సీవీ ఆనంద్ నేతృత్వంలో ఏసీబీ బృందాలు జరుపుతున్న వరుస దాడులతో అవినీతిపరుల గుండెల్లో గుబులు పుట్టడమే అందుకు కారణం. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ ఎస్సై కొద్దిరోజులక్రితం ఓ దుకాణ యజమాని తనకు లంచంగా ఇచ్చిన 15 వేలను తిరిగి ఇచ్చేయడం చర్చనీయాంశమవుతున్నది. › 11

## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ సీటీవో

- జీఎస్టీ లైసెన్స్‌కు 10 వేల లంచం › 11
- రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వెంకటేశ్వర్‌రెడ్డి







# గురుకుల గెస్ట్ లెక్చరర్లు వెయ్యి మందిపై వేటు!

- 'సాంఘిక సంక్షేమ' సొసైటీ కార్యదర్శి ఉత్తర్వులు
- మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వని సర్కారు
- ఒక్క వేటుతో వెయ్యిమంది తొలగింపు దారుణం
- బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం › 11

## కొత్తగా తెలంగాణ విద్యాకమిషన్

- చైర్మన్, ముగ్గురు సభ్యులతో ఏర్పాటు › 11

# ఆర్థిక శాఖలో బిల్లుల దందా!

## చెయ్యి తడిపితేనే నిధుల విడుదల

- పది నెలల కిందటి బిల్లులు కాదని పది రోజుల కిందటి బిల్లుకు మోక్షం › 7
- టీచర్ల జీపీఎఫ్ పార్ట్ బిల్లుల్లోనూ దందా
- ప్రాధాన్యక్రమాన్ని గాలికొదిలిన ఆర్థికశాఖ
- కేసీఆర్ హయాంలో నెలలోపే మంజూరు





# కాంస్య దీప్తి

పారాలింపిక్స్‌లో తెలంగాణ అమ్మాయికి పతకం › 12

400మీ. టీ20 రేసులో మెడల్